1 St Happy Work Anniversary. Year

షణ్ముఖ SHANMUKHAVELUGU | APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 4 ఫిబ్రవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మెట్ పల్లిలో అజీమ్ బొలేరో వాహనంలో రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు







షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 03 మెట్ పల్లి పట్టణంలోని కోదండ రామాలయం ముందు మాకు వచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లై వారితో వాహనాలు తనిఖీ చేయు చుండగా బొలెరో వ్యాన్ నంబరు టీఎస్ 21 7963 గల బండి దాని డ్రైవరు మరియు ఓనరు ఎండి అజీమ్, మెట్ పల్లి పట్టణ నివాసి తన వాహనంలో సుమారు 25 క్వింటాల్ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తీసుకువచ్చు చుండగా అట్టి వ్యానును ఆపి అట్టి వ్యాను లోని బియ్యాన్ని స్వాధీనపరచుకుని తదుపరి చర్యల నిమిత్తం బోలోరో వాహనాన్ని మరియు దాని డ్రైవర్ మరియు ఓనర్ ను తగు చర్యల నిమిత్తం పంచనామా వ్రాసి స్వాధీన పరుచుకున్నారు ఇట్టి తనిఖీల్లో మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తన సిబ్బందితో మరియు సివిల్ సప్లై సిబ్బంది కలిసి తనిఖీ చేశారు

# జమ్మికుంట సహచర పిల్లల ఆసుపత్రిలో వైద్యం వికటించి 20 నెలల చిన్నారి మృతి

వైద్యుడి నిర్లక్ష్యమే అంటున్న తల్లిదండ్రులు

– చనిపోయాక తీసుకొచ్చారు అంటున్న వైద్యుడు

షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ఫిబ్రవరి 03 కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సహచర పిల్లల ఆసుపత్రిలో సోమవారం రాత్రి 10 నెలల చిన్నారి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మొగులపల్లి మండలం పోతు గల్లు గ్రామానికి చెందిన అయిత సతీష్ పోతుగల్ తను ఉంటున్న ఊర్లోనే కిరాణం షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. శనివారం రోజున తమ ఇరవై నెలల కుమార్తెకు జ్వరం వచ్చిందని జమ్మికుంట పట్టణంలోని సహచర పిల్లల ఆసుపత్రిలో జాయిన్ చేసారు. శనివారం రోజు వరకు సహచర పిల్లల ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించి తగు చికిత్స చేసి సిరప్ ఇచ్చి ఇంటికి పంపియగా సోమవారం రోజున సాయంత్రం సిరప్ తాగిన నుండి మత్తులో ఉండడం చూసి తండ్రి సాయంత్రం 8 గంటలకు జమ్మికుంట పట్టణంలోని సహచర హాస్పిటల్ కి తీసుకువచ్చారు తీసుకొచ్చిన సందర్భంలో ఆ పాపని వైద్యుడు తిరుపతయ్య వైద్యం అందించడానికి సిద్ధపడిన వైద్యుడు పాప ఇక్కడికి రాకముందే మార్గమధ్యలో లేక ఇంటి వద్దను చనిపోవడం జరిగిందని, ఆస్పత్రికి తీసుకువచ్చిన పాపకు సిపిఆర్ చేసి ప్రయత్నించిన లాభం లేకపోవడంతో పాప చనిపోయిందని వైద్యుడు నిర్ధారించాడు. కాగా తల్లిదండ్రులు మాత్రం వైద్యులు ఇచ్చిన సిరప్ వల్లనే మా పాప చనిపోయిందని పాపను పట్టుకొని ఏడుస్తూ 20 నెలల పాప ఇప్పటివరకు మామూలు జ్వరం తప్ప ఎంతో చురుకుగా బలంగా ఉండేదని డాక్టర్ రాసిన సిరప్ లు పోయినప్పటి నుండి మత్తుగా ఉండి , నిరసించి పోతున్నట్టు గా గమనించి ఆమెను లేపే ప్రయత్నం













చేయగా లేవకపోవడంతో ఆస్పత్రికి తీసుకురావడం జరిగిందని మా పాప మరణానికి కారణం వైద్యుడు తిరుపతయ్యేనని పాప తల్లిదండ్రులు అన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది ఆస్పత్రికి రాగా పాప మరణించిన సంగతిని అడిగి తెలుసుకున్న పట్టణ సీఐ రవి వివరణ కోరగా మా పాప మరణానికి కారణమైన ఈ ఆసుపత్రికి ఎవరు కూడా రావద్దని తెలియజెప్పడానికి తప్ప ఆసుపత్రి నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించడం లేదని సీఐ కి తెలిపారు. వివరాలు తెలుసుకున్న పట్టణ సీఐ పాప తల్లిదండ్రులను పాప మృతదేహాన్ని అక్కడి నుండి పంపించారు



## నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం

- రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదు
- బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను
- ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను
- కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్

## ప్రతి ఒక్కరికీ విద్యా అందాలి

- రాష్ట్రంలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై ఉండాలి
- దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలి
- విద్యా వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం
- ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదు



సిద్దిపేట జిల్లా:

తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచ డానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని సోమవారం వర్గల్ మండల కేంద్రంలోనీ శ్రీ విద్య - మిగతా3లో

## దేశంలో మకాం వేసిన చైనా

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన మంచిదే అయినా దానిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది
- ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయింది
- అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసింది

# తెలంగాణకు కొత్త ఎయిర్ పోర్టులు



- పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు
- రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఒక్కటే దిక్కు.
- రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది.
- తెలంగాణలోని నాలుగు ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అడుగులు పడనున్నాయి
- తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా... 120 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేస్తామని ప్రకటన

హైదరాబాద్

తెలంగాణలో ఎయిర్‌పోర్టులు చాలా తక్కువ. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కటే దిక్కు. బేగంపేట ఎయిర్‌పోర్టు వీఐపీల కోసం వినియోగిస్తుండగా.. వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో సేవలందించేది. ప్రస్తుతం మాత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక ప్రకటన చేశారు. పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా - మిగతా3లో

## పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోంది

- చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు..
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు
- ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది



# జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి..






షణ్ముఖ వెలుగు జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03 :రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరడానికి అధ్యాపకులు ప్రచార కార్యక్రమం నిర్వహించాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి జగిత్యాల మహిళా, ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించి అధ్యాపకులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు అర్హులైన అధ్యాపకుల బోధనలో అన్ని మౌలిక సదుపాయాలతో వెలసిల్లుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థినీ విద్యార్థులు చేరడానికి అధ్యాపకులు అందరూ ప్రచార కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందుకు కార్యాచరణ రూపొందించుకొని మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, మోడల్ స్కూలు జూనియర్ కళాశాలలో, కస్తూర్బా జూనియర్ కళాశాలలను సందర్శించాలన్నారు. గతంలో సంఘం ప్రచార కార్యక్రమం వలన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 25 వేల నుండి 62 వేల వరకు పెరిగిందని, మరింత కృషి చేస్తే ప్రభుత్వ కళాశాలలకు మహర్దశ చేకూరుతుందన్నారు. తమ వంతు బాధ్యతగా అందరూ అధ్యాపకులు ఇందుకు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ప్రచారం కోసం గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సంఘం అధ్యక్షులు డా. ఏ. శ్రీనివాస్, లేడీ సెక్రటరీ సంగీత రాణి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు కె రామకృష్ణ , టి. శ్రీనివాస్, జి. చంద్రయ్య, వి. వరప్రసాద్, ఎన్. వాసవి పాల్గొన్నారు.

# త్వరలో 100 అమృత్ భారత్ రైళ్లు




సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర రైల్వే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ముఖ్య స్టేషన్ల పరిధిలో కవచ్ టెక్నాలజీని వేగంగా ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో అన్ని చోట్ల పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే.. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. త్వరలో దేశవ్యాప్తంగా 100 అమృత్ భారత్ రైళ్లు కూడా వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 200 వందే భారత్ రైళ్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ఆటోమేటిక్ రైలు రక్షణ టెక్నాలజీ కవాచ్‌ను అమలు చేస్తామని తెలిపారు. 2026 నాటికి కవాచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని.. రైల్వే భద్రత కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ఇండియన్ రైల్వే కోసం 2.52 లక్షల కోట్లను కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. రైల్వేబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,417 కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.. అలాగే.. ఏపీలో 73 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీకి యూపీఏ హయాం కంటే.. ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఏపీకి 11 రెట్ల కేటాయింపులు పెరిగాయని వివరించారు. ఇక రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు మంజూరు చేశామని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 1326కి.మీ కవచ్ టెక్నాలజీ పనిచేస్తోందని తెలిపారు.

# పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోంది



**న్యూఢిల్లీ:** విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీ విద్యార్థులతో మోదీ సోమవారంనాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యా విధానంపై విమర్శలు గుప్పించారు. "తొమ్మిదవ తరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను వాళ్లు (ఆప్ ప్రభుత్వం అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్న వాళ్లనే పైతరగతులకు పంపిస్తున్నారని తెలిసింది. సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది" అని విద్యార్థులతో ప్రధాని అన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**అభివృద్ధి గాలులు వీస్తున్నాయి..**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండటంతో ప్రధానమంత్రి గత కొద్దిరోజులుగా వరుస ర్యాలీల్లో పాల్గొంటూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారంటూ ప్రచారం సాగించారు. ఆదివారంనాడు ఆర్కే పురం ర్యాలీలో వసంత పంచమి రాకతో వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో అభివృద్ధి గాలులు వీచనున్నాయని అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు. ఆప్ ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని, ఢిల్లీ ప్రజలకు సేవ చేసే ఒక్క అవకాశం తమకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్య పరిష్కారానికైనా తాను వెనుకాడేదని లేదని హామీ ఇచ్చారు. ఢిల్లీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఒక్క మురికివాడను కూడా కూల్చే ప్రసక్తి లేదని, మురికివాడల్లో నివసించే వారికి కేవలం రూ.5కే పూర్తి పోషకాహారం అందిస్తామని, ఆటోడ్రైవర్లు, డొమిస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

# సీఈసీకి బీజేపీ ఆఫర్ : కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరి కొద్ది గంటల్లోనే ముగియాల్సి ఉన్న తరుణంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి సీఈసీ లొంగిపోవడం చూస్తుంటే ఎన్నికల కమిషన్ తన అస్థిత్వం కోల్పోయినట్టు కనిపిస్తోందని అన్నారు. ఈ నెలాఖరులతో సీఈసీ రిటైర్ అవుతుండటంతో ప్రజల మనసుల్లో ఇలాంటి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. "రిటైర్మెంట్ తరువాత ఆయనకు ఏ పోస్ట్ ఆఫర్ చేశారు, గవర్నర్ పోస్టా, రాష్ట్రపతి పోస్టా? ఏ పోస్ట్ కావచ్చు?" అని మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ అన్నారు. "రాజీవ్ కుమార్‌ను ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను. మీ బాధ్యతలను మీరు న్యాయబద్ధంగా నిర్వర్తించండి. పదవి కోసం పాకులాడవద్దు. మీ పదవీకాలం చివర్లో దేశాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయవద్దు" అని కేజ్రీవాల్ కోరారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ ప్రత్యర్థి పర్వేష్ వర్మపైన కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూస్తోందని అన్నారు. ఆప్ కార్యకర్తలను ప్రచారం చేయకుండా బీజేపీ అడ్డుకుంటోందని, దాడులు చేస్తోందని ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి ప్రత్యేక పరిశీలకులను నియమించాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంది. ఆప్ అభ్యర్థిగా కేజ్రీవాల్ పోటీలో ఉండగా, బీజేపీ నుంచి పర్వేష్ వర్మ, కాంగ్రెస్ నుంచి సందీప్ దీక్షిత్ పోటీ పడుతున్నారు.

ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ కు సత్కారం



షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 03 :వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా రెండో సారి ఎన్నికైన గంట రవికుమార్ ను గజమాలతో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నర్సింహా రాములు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం మండలాల అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు యువ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ తహసీల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల ఆందోళన



**షణ్ముఖ వెలుగు జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం జరిగిందని సోమవారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆందోళన చేపట్టారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ చేపట్టిన ఈ ఆందోళనా కార్యక్రమంలో పార్టీ బాధ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా అమెరికా పర్యటనపై రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం

**న్యూఢిల్లీ:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని కోరేందుకు గత డిసెంబర్‌లో తాను అమెరికా వెళ్లినట్టు రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఖండించారు. రాహుల్ మాటల్లో ఎంతమాత్రం వాస్తవం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని తప్పుపట్టారు. "2024 డిసెంబర్‌లో నా అమెరికా పర్యటనపై విపక్ష నేత అవాస్తవాలు మాట్లాడారు. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు వెళ్లాను. ఆ తర్వాత మన కాన్సుల్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను. ఏ దశలోనూ ప్రధానమంత్రికి ఆహ్వానం విషయంపై చర్చ జరగలేదు. మన ప్రధాని సహజంగా అలాంటి ఈవెంట్లకు వెళ్లరనే విషయం అందరికీ తెలిసిందే. ప్రత్యేక ప్రతినిధులనే భారత్ పంపుతుంటుంది. రాహుల్ రాజకీయ ఉద్దేశాలతో ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు. కానీ ఇలాంటి వ్యాఖ్యలు విదేశాల్లో మన దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తాయి" అని జైశంకర్ అన్నారు.

**రాహుల్ ఏమన్నారు?**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నరేంద్ర మోదీని ఆహ్వానించాల్సిందిగా కోరేందుకు విదేశాంగ మంత్రి పలుమార్లు అమెరికా వెళ్లారని అన్నారు. మనకంటూ ఒక ఉత్పత్తి వ్యవస్థ, సొంత టెక్నాలజీ ఉంటే అమెరికా అధ్యక్షుడే ఇక్కడకు వచ్చి ప్రధానిని ఆహ్వానిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలో ఉత్పత్తి, సాంకేతికరంగాలపై భారత్ పూర్తి స్థాయి దృష్టి పెట్టాలని చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**తప్పుపట్టిన కిరణ్ రిజిజు**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తప్పుపట్టారు. దేశ ప్రధాని గురించి ప్రతిపక్ష నేత ఇలాంటి నిరాధార ఆరోపణలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. రెండుదేశాల మధ్య సంబంధాలకు చెందిన అంశంపై సరైన నిర్ధారణ లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. దీనికి వెంటనే రాహుల్ సమాధానిమిస్తూ "మీ ప్రశాంతతకు భంగం కలిగించినందుకు క్షమాపణ చెబుతున్నాను" అన్నారు.

## దేశంలో మకాం వేసిన చైనా

**న్యూఢిల్లీ:** ఉత్పత్తి ఆధారిత దేశంగా భారత్ విఫలమై దానిని చైనాకు అప్పగించిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన మంచిదే అయినా దానిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో సోమవారంనాడు చర్చ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయిందని, అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందన్నారు. సమాజంలో సామాజిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని తెలిపారు. చైనా దిగుమతుల ప్రభావంపై భారతీయ యువత ఆందోళనకు కారణమవుతోందని, ఇందువల్ల ఎదురయ్యే సమస్యలను గుర్తెరిగి ఉత్పత్తిరంగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్.. ఇవాళ 12.6 శాతంగా ఉందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని చెప్పారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ఆయన ప్రయత్నించడం లేదని కూడా చెప్పనని, ఆయన ప్రయత్నించినా విఫలమయ్యారని చెప్పగలనని అన్నారు. చైనా జోక్యంపై రాహుల్ మరింత వివరిస్తూ, ప్రస్తుతం ఇండియాలో చైనీయులు ఉన్నారని, కానీ ప్రధాని దానిని తోసిపుచ్చుతున్నారని, అయితే ప్రధాని వాదనపై ఆర్మీ ఏకీభవించడం లేదని అన్నారు. "మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానం. ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటాయన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదు. ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుంది. ఇవాళ మనం డాటాను చూస్తే, ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదే" అని రాహుల్ అన్నారు.దేశంలోని యువతకు ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోతోందని రాహుల్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రతి ఏటా ఒకేలా ఉంటోందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## ఆ ప్రభుత్వం వాహనదారులకు షాక్.. ఇలా చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు!

ట్రాఫిక్ నిబంధనలపై బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అయితే కొందరు ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అలాంటి వారిపై బెంగళూర్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా ఫుట్‌పాత్‌పై వెళ్లే

## నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 03:** నగర సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. నగరంలో పలు వార్డులో సమస్యలు తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయుటకు జోనల్ లోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు సంబంధిత కార్పొరేటర్ లతో కలిసి శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, కాలనీలలో దీర్ఘకాలిక సమస్యల పై దృష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఇప్పటికీ వరకు సుమారు 15 వ వార్డులో పర్యటించి వివిధ సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం హఫీజ్ పేట్ లోని పలు కాలనీలలో మేయర్ పర్యటించి శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం మేయర్ ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వెడల్పు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నలగండ్ల చెరువులో సి అండ్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు అభివృద్ధికి సి ఎస్ ఆర్ పద్ధతిలో చేస్తున్న నేపథ్యంలో రాంకీ వాళ్ళు వ్యర్థాలను తీసుకొని పోవడం లేదని అందుకు వెంటనే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నవోదయ కాలనీ సివరేజ్ వాటర్, సెంట్రల్ యూనివర్సిటీ నుండి వరద నివారణకు చేపట్టే పనులను మేయర్ పరిశీలించారు. మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సి ఈ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్, డిసి ముకుంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కేంద్రాన్ని పరిశీలించిన - కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్






**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 03:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కేంద్రాన్ని సోమవారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, గతంలో ప్రజా పాలన పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది పేర్లు ఆన్ లైన్ లో రాలేదని ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, కాబట్టి మరొక సారి దరఖాస్తుల స్వీకరణ చేయటానికి కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ పేరు రాలేని వారు ఈ యొక్క ప్రజా పాలన దరఖాస్తును నింపి ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంసీ శ్రావణ్ కుమార్, టాక్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సీఓ పద్మ, ఆర్పి రూప రెడ్డి, రఫియా బేగం, సీనియర్ నాయకులు నరసింహ సాగర్, సంజు, గణపతి, వీరేజ్, సాబెరా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అధికారులదే కీలక బాధ్యత

మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల నర్సక్క



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 03 :** రానున్న వేసవి నాటికి తాగునీటి కష్టాలు తలెత్తకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మెట్ పల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ఎర్రోళ్ల నర్సక్క హనుమాండ్ల యాదవ్ అన్నారు. మెట్ పల్లిలో సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసిపోగా, తాజాగా నియోజకవర్గంలో మెట్ పల్లి, కోరుట్ల మున్సిపాలిటీలో చైర్మన్ ల పదవి కాలం కూడా పూర్తయిందని, దీంతో పాలక వర్గాల తోడ్పాటు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లో సీఎం రేవంత్ రెడ్డి పై మరింత బాధ్యత పెరిగిందని నర్సక్క పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని అందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఏర్పాటులో ప్రజలే కాకుండా ఉద్యోగులూ కీలక పాత్ర పోషించారని, పంచాయతీ, మున్సిపాలిటీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగిసిన ప్రస్తుత తరుణంలో పథకాల అమలులో అదనపు బాధ్యతల భారం అధికారులపై పడిందని, ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్టను ఇనుమడింప జేయాలని అధికారులను కోరారు. ఈ ఏడాది జనవరి నెలలోనే మెట్ పల్లి, కోరుట్ల మున్సిపాలిటీలతో పాటు పలు గ్రామాల్లో తాగునీటి సరఫరాకు అవరోధాలు ఎదురవుతున్నాయని, మిషన్ భగీరథ ద్వారా ఇళ్లకు నీళ్లు అందించే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నీళ్లు అందించే విషయంలో లోపాలను అధికారులు గుర్తించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేలా ఇప్పటినుంచే దృష్టి పెడితే వేసవిలో తాగునీటి ఎద్దడి దరి చేరదని అన్నారు అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పూర్తిగా అర్హులకే కేటాయిస్తోందని నిరుపేదలకు న్యాయం చేయడం కోసమే తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు

## లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 03:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనెల 7 న హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడ్డ గూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సూరారం రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగ యాదవ్, ఇటికాల చిరంజీవి, బాలెంల సాగర్, బాలెంల సైదులు, బాలెంల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి పాఠశాలలో విద్యార్ధులకు అక్షరాభ్యాసాలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 03:** మండలంలోని ముత్యం పేట అంగన్వాడి పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని అంగన్వాడి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అంగన్వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు జరిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొత్త పలకలు బలపాలు తో అక్షరాభ్యాసాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోబిన్, అంగన్వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత,లక్ష్మి, కృష్ణవేణి లతో పాటు విద్యార్థుల తల్లులు, ఆశా వర్కర్లు సుజాత,లయ,వనిత తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 03:** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం దర్శించుకున్నారు ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం గ్రామాభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ధ్వజస్తంభ పునర్నిర్మాణ దాత బైరినేని ప్రదీప్ రావు దంపతులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, అంతడుపుల నరసయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మోతే రమేష్, ఏనుగు రాజారెడ్డి, నిమ్మల రాజేశం, మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఏనుగు రాజు, బొల్లారం వినోద్, వేములవాడ దేవరాజాం, సిలివేరి రాములు, పిడుగు తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, వాల్గొండ రాములు, డాక్టర్ బైర ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతి నిధి ఫిబ్రవరి 03:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ, టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గ పోరు విభేదాలతో వేరు వేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.


## కాంగ్రెస్ పార్టిలో చేరిన చల్లూరు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్



**షణ్ముఖ వెలుగు వీణ వంక మండల ప్రతినిధి ఫిబ్రవరి 03 :** వీణ వంక మండలం చల్లూరు గ్రామ మైనార్టీ బిఆర్ఎస్ నాయకులు మజీద్ కమిటీ సదర్ ఎండీ నసీరోద్దీన్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .చల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉండే విధంగా కృషి చేస్తానని, చల్లూరు గ్రామంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా తన వంతు కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇజాజ్ పాషా, నాయకులు అలె మధుసూదన్, నారాయణదాసు కార్తీక్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సోహెల్ హైమద్ తదితరులు పాలుగోన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుష్ డిమాండ్



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి ఫిబ్రవరి 03 :**తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన కుల బీసీ కుల గణన సర్వే ఫలితాలను నిన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక లెక్కలను వెల్లడించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే అందులో 10.08 శాతం బీసీ ముస్లింలు ఉన్నారని అధికారిక లెక్కలు చెప్పడం జరిగింది. దీని ఆధారంగా జమ్మికుంట కొత్తపల్లి లో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ దూదేకుల మైన మేము రాష్ట్రంలో 10% ఉన్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కడు దారిద్ర్యంలో బ్యాండు మేళాలు వాయిస్తూ, పరుపులు కుడుతూ, పాత ఇనుప సామాన్లు పనులు చేస్తూ, చికెన్ సెంటర్లు నిర్వహిస్తూ చాలీ చాలని బ్రతుకులు తో బ్రతుకుతున్న దూదేకుల కులస్థులు పేరుకే ముస్లింలు కానీ ఇప్పటివరకు ముస్లిం కార్పొరేషన్ ద్వారా వీరికి ఎటువంటి లబ్ధి జరగలేదని ఎవరైతే ఫార్వర్డ్ ముస్లింలుగా ఉన్న వారికే ప్రభుత్వం ప్రకటించిన 2.48 శాతం ముస్లింలు ఎవరైతే ఉన్నారో వీరికి మాత్రమే కార్పొరేషన్ సౌకర్యాలు అందుతున్నాయని జనాభా పరంగా మాత్రమే 10 శాతం దూదేకుల వారు కౌంటుకు వస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మాత్రం వెనుకబడి పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ద్వారా ఇప్పటికీ మా బలం మా బలగం ఎంతో తెలిసిపోయిందని, దీనినే ప్రభుత్వాలు గుర్తించి దృష్టిలో పెట్టుకొని దూదేకుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరిని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందే రకంగా ప్రయత్నం చేయాలని లేనియెడల ప్రభుత్వాలకు మా 10 శాతం బిసి ముస్లింలు ఎవరైతే ఉన్నారో వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీసీ ముస్లిం నాయకులు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖాదర్ లు పాల్గొన్నారు.

## టిడిపి నేత లక్ష్మీనారాయణ కు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత బోగ లక్ష్మీనారాయణ చిత్రపటానికి సోమవారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆ పార్టీ నాయకులు బోగ లక్ష్మీనారాయణ కుమారులు బోగ వెంకటేష్ బోగ సంతోష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇఫ్టూ ఏఐకేఎంఎస్ నాయకులు ఆర్ జనార్ధన్ కల్లెపు అడవయ్య బేజాడి కుమార్ తలారి వెంకటేష్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 03:** మెట్ పల్లి పట్టణంలో సోమవారం త్రిశక్తి ఆలయంలో వసంత పంచమి పురస్కరించుకొని అక్షర అభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,పురోహితులు సాకేత్ శాస్త్రి వేద మంత్రాలతో అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, సముద్రాల భానుమూర్తి బేతు భాస్కర్ ఉడుత శ్రీనివాస్ ఆడెపు రమణ పలువురు పాల్గొన్నారు

## జేఏసీ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 03:** మెట్ పల్లి డ్రైవర్ వెల్ఫేర్ జేఏసీ అసోసియేషన్ కమిటీ డ్రైవర్ వెల్ఫేర్ మూడు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో టాటా మ్యాజిక్ డ్రైవర్ డి. శ్రీనివాస్ అనారోగ్యంతో చనిపోవడంతో జేఏసీ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా పదివేల రూపాయలు అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనారోగ్యంతో సభ్యులు చనిపోతే అసోసియేషన్ తరపున కొంతమేర ఆర్థిక సాయం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులావత్ శివ లాల్ నాయక్ ఉపాధ్యక్షులు రంగు సంపత్ గౌడ్, మూడు సంఘాల అధ్యక్షులు మోహన్ తదితరులు పాల్గొన్నారు

## వేంపల్లి గ్రామ చెరువులో మొసలి ప్రత్యక్షం

**– భయాందోళనలో పరిసర ప్రాంత రైతులు**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 03:** మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలోని చెరువులో సోమవారం మొసలి ప్రత్యక్షమైంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం వేంపల్లి గ్రామ శివారులోని తాళ్ల చెరువులో అటుగా వెళ్తున్న రైతులకు మొసలి ఒడ్డు పై తిరుగుతూ కనిపించింది. దీంతో పరిసర ప్రాంత రైతులు భయాందోళనలకు గురయ్యారు. గత నాలుగు రోజులుగా చెరువు పరిసరాల్లోనే మొసలి ఉన్నట్లు తెలిపారు. కావున ఫారెస్ట్ అధికారులు మొసలిని పట్టుకొని పరిసర ప్రాంత రైతులకు గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి కుత్బుల్లాపూర్ ను స్పోర్ట్స్ హబ్ గా మారుస్తాం

**: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....**




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 03 :** 132 – జీడిమెట్ల డివిజన్ లోని సెయింట్ మోసెస్ హైస్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మెనెజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డి హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే మానసిక పరిపక్వత తో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లు గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిన్ పల్లి లో అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు






**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 03:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన కోరుట్ల మండలంలోని జోగిన్ పల్లి గ్రామంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలలో నుండి హాజరైన వేల మంది భక్తుల సమక్షంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించి అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జనవరి 29వ తేదీ నుండి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో ప్రబంధ సేవా కాలం, సంపూర్ణ శరణాగతి, నమ్మాల్వార్, పరమాపద ఉత్సవం, అంకురారోపణ, ధ్వజారోహణం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు సోమవారం వరకు ముగియగా మంగళవారం నుండి రథ సప్తమి పురస్కరించుకొని డోలోత్సవం, రథయాత్ర, మహా పూర్ణాహుతి, నాగవల్లి, సప్తపరుణాలు, శ్రీ పుష్పయాగం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు మరిన్గంటి కళ్యాణాచార్య, వెంకటకృష్ణ, రాము, వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్లాస్టిక్ ను నిషేధించి కేవలం ఆకులతో చేసిన విస్తారాకుల తో వేల మందికి మహా అన్న ప్రసాద వితరణ చేయడం జోగిన్ పల్లి గ్రామ వాసులు తీసుకున్న నిర్ణయానికి ఎంతో మంది అభినందిస్తున్నారు. ఈ గ్రామంలో కొన్నేళ్ల నుండి సౌండ్ పొల్యూషన్ తో ఎంతో మంది హార్ట్ ఎటాక్ రావడం అనేక చెవికి సంబంధించిన సమస్యలతో బాధపడడం తో డీజే లను కూడా అనుమతించక పోకపోవడం ఆ ఊరి కట్టుబాట్లకు చాలా గ్రామాలు సలాం కొడుతున్నాయి. సోమవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, వనతడుపుల నర్సయ్య, గుగ్గిళ్ళ సురేష్, ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇంద్రాల హరీష్, బిట్కు సహదేవ్, అశోక్ , రాజు, నర్సయ్య, సీనియర్ నాయకులను ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. వారి వెంట ఉత్సవ కమిటీ సభ్యులు సైదు గంగాధర్, పోతవేని శేఖర్, ముత్యపు శేఖర్, ఎద్మల భూమా రెడ్డి, కనికారపు రాజేశం తదితరులున్నారు.

## బైక్ దొంగల ముఠాను అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 03 :** డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిసిపి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మహేష్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి కౌసల్య కాలని బాచుపల్లి నివాసి, తను తన పాత బైక్ ని విక్రయించేందుకు ఇచ్చేందుకు ఓఎల్ఎక్స్ యాప్ లో పెట్టడంతో దానిని కొనడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు దాన్ని టెస్ట్ డ్రైవ్ చేస్తా అని చెప్పి బండి తీసుకొని పారిపోయారని బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాచుపల్లి పోలీసులు క్రైమ్ నెంబర్ 59/25, 318,303 కింద కేసు నమోదు చేసుకుని ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న బాచుపల్లి పోలీసులు, సీసీ కెమెరాల ఆధారంగా ఆటోలో ముగ్గురు వ్యక్తులను అతి కష్టం పైన గుర్తించి వారిని పట్టుకుని విచారించగా రమేష్ బాబు బైక్ మెకానిక్ గా పని చేసేవాడని ప్రస్తుతం రాపిడో బైక్ లో పనిచేస్తున్నాడని సూరారం కు చెందిన గుండప్ప అనే ఇతను కూడా రాపిడ్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడని మూడో వ్యక్తి పరారీలో ఉన్నాడని అతని వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని అన్నారు . మహేష్ అనే వ్యక్తిని మాటల్లో పెట్టి అతని దగ్గర నుంచి బైక్ తీసుకొని పరారయ్యారని ఇవే కాకుండా ఇలా ఇంకా 6 టూ వీలర్ దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నారని అందులో మూడు(3) టూ వీలర్ బండ్లు బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఉన్నట్టు, (1) కె బి హెచ్ పి పోలీస్ స్టేషన్ లో, (1) బైకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో,1 బైకు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్టు తెలిపారు. ఈ (6) ద్విచక్ర వాహనాలు కూడా డిసెంబర్ నుండి జనవరి వరకు దొంగతనం చేసినట్టు తెలిపారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన బాచుపల్లి సీఐ డిఐ, వారి సిబ్బందిని అభినందించారు

## స్విమ్మింగ్ క్రీడాకారులను అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**షణ్ముఖ వెలుగు వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 03 :** హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 3 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో పథకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై , 4ఐ100 మీటర్స్ ఫ్రీ స్టైల్ రిలే విభాగంలో కాంస్య పతకం సాధించిన స్విమ్మింగ్ క్రీడాకారులు ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గొర్రె శంకర్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), రాపంగి వీరన్న, మహేష్ కరుణాకర్, భీమగోని ప్రశాంత్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్) అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జి ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 03 :** సామజిక సేవా కార్యక్రమం దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుమల లావణ్య లక్ష్మన్ టీ పీసీసీ గల్ఫ్ కన్వీనర్ బీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ మకిలీ ఇజ్రాయిల్ మాజీ సర్పంచ్ తేలు నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ మార్గం నర్సారెడ్డి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుంద్ర సురేందర్ వినయ్ రెడ్డి భూమేష్ రాజు మతీన్ మధుకర్ రాజేందర్ శంకర్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి దొనిపాల శంకర్ శ్రీనివాస్ రెడ్డి బాలకృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.